క్లుప్తంగా

మంత్రి ఈశ్వర్‌కు పద్యమాలిక సమర్పణ



పద్యమాలికను సమర్పిస్తున్న శ్రీనివాస్

ధర్మపురి: రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై ఉన్న అభిమానంతో ఓ అభిమాని పద్య మాలికను సమర్పించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ధర్మపురికి చెందిన రాపర్తి శ్రీనివాస్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. మంత్రి ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధే కాకుండా ఇతరులపై చూపిస్తున్న ఆదరాభిమానాలపై ఒక పద్యరూపంలో రాసి శనివారం మంత్రి కార్యాలయంలో అందజేశారు.

కుల సంఘ భవనాలకు ప్రొసీడింగ్‌లు

ధర్మపురి: మండలంలోని నాగారం గ్రామంలోని రెడ్డి కుల సంఘానికి, తిమ్మాపూర్ గ్రామంలోని మాల, మాదిగ కుల సంఘ నూతన భవనాల కోసం రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం ఒక్కో భవనానికి రూ.5లక్షల చొప్పున ప్రొసీడింగ్‌లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ కాల్ల సత్తయ్య, నాగారం గ్రామస్తులు గడ్డం సత్యనారాయణరెడ్డి, బోజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డి ఉన్నారు.

అల్ఫోర్స్‌లో వార్షిక వేడుకలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నరేందర్‌రెడ్డి

మల్యాల: మల్యాల అడ్డరోడ్డులోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ ఆరంభోత్సవ పేరుతో నిర్వహించిన వార్షిక వేడుకలకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. అనంతరం పాఠశాలలో వార్షిక పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

వీరాపూర్‌లో జోగి పండుగ

రాయికల్: మండలంలోని వీరాపూర్ గ్రామంలో ఎల్లమ్మ బోనాల పండుగ సందర్భంగా శనివారం జోగి పండుగను గౌడ సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు ఊరేగించారు.

కరపత్రం ఆవిష్కరణ

రాయికల్: పట్టణంలో ఏప్రిల్ 4న బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీరహనుమాన్ విజయయాత్ర కరపత్రాలను శనివారం పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ జిల్లా విద్యార్థి ప్రముఖ్ గాందారి మనోహరచారి, నాయకులు కాయితి గంగాధర్, తోపారపు రవీందర్, వినయ్, జలేందర్, రాజ్‌కుమార్, సతీశ్, శేఖర్, రవి, ప్రవీణ్ పాల్గొన్నారు.

సహకార సంఘంలో అక్రమాలపై విచారించాలి

మెట్‌పల్లి: మెట్‌పల్లి విశాల సహకార సంఘంలో అక్రమాలు జరుగుతున్నాయని, వీటిపై విచారణ జరపాలని డైరెక్టర్లు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, కొప్పెల రాములు డిమాండ్ చేశారు. సంఘం కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. గడిచిన మూడేళ్లలో చూపిన ఖర్చులపై ఉన్నతాధికారులు విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కోరుట్లరూరల్: మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామంలో కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. వారం రోజుల పాటు ఈ శిబిరాన్ని నిర్వహిస్తామని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లికార్జున్ తెలిపారు. సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు, ఎంపీటీసీ పంచిరి విజయ్‌కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీలి వాసవి, ఉపసర్పంచ్ మరు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి రామకృష్ణ, జెడ్పీహెచ్‌ఎస్, పీఎస్ హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

విహారయాత్రకు నందగిరి విద్యార్థులు

పెగడపల్లి: మండలంలోని నందగిరి తెనుగువాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఒక రోజు విహారయాత్రకు తరలివెళ్లారు. ఎలగందుల ఖిల్లా, కరీంనగర్‌లోని డీర్‌పార్క్, మానేర్ డ్యామ్‌ను ఈ సందర్భంగా విద్యార్థులు సందర్శించారు. హెచ్‌ఎం వెంకటేశం, టీచర్ జహారా బేగం, కుక్ వసంత పాల్గొన్నారు.

దళారులకు డబ్బులు ఇవ్వొద్దు

- అర్హులైన వారికే దళితబంధు
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం: దళితబంధు పథకం కోసం దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని అర్హులైనవారికే దళిత బంధు పథకం మంజూరు చేస్తామని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11:30కు జరగాల్సి ఉండగా మధ్యాహ్నం 1:30కు నిమిషాలకు ప్రారంభం కావడంతో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు నిరీక్షించారు. ముందుగా ఆయా శాఖాల అధికారులు తమ సమీక్షలు చదివి వినిపించగా వ్యవసాయశాఖ సమీక్ష ఏవో దీపిక చదివింది. యామాపూర్ సింగిల్‌విండో పరిధిలో యూరియా కొరత ఉందని సింగిల్‌విండో చైర్మన్ అంకతి రాజన్న తెలపగా యూరియా కొరత ఎక్కడా లేదని డబ్బులు చెల్లించగానే అన్ని సొసైటీలకు యూరియా పంపిస్తున్నట్లు ఏవో సమాధానం ఇచ్చారు. కొమటికొండాపూర్‌లో ఇటీవల వీధికుక్కల దాడిలో గొర్రెలు చనిపోయిన దానవేని మల్లయ్యకు నష్టం జరిగిందని పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేకు తెలుపగా నష్టం అంచనా వేసి పంపించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ పద్మ సమీక్ష చదువుతూ రేషన్ షాపుల్లో బియ్యంతో పాటు 454 కిలోల చక్కెరను సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. రేషన్ షాపుల్లో చక్కెర ఇవ్వడం లేదని పలువురు సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకువచ్చారు. వచ్చే నెల అన్ని రేషన్ షాపుల్లో చక్కెర ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిప్యూటీ తహసీల్దార్‌ను ఆదేశించారు. క్రీడా ప్రాంగణ పనులు చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు రావడం లేదని సర్పంచు సంగం సాగర్, సోమ ప్రభాకర్, నేమూరి లత ప్రస్తావించారు. వెంటనే బిల్లులు చేయాలని ఇన్‌చార్జి ఏపీవో వినోద్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు.

ఇల్లు కట్టుకోవడానికి రూ.3లక్షలు..

మాట్లడుతూ మండలంలో 170 మందికి దళిత బంధు పథకం మంజూరైందని, ఎవరైనా దళారులు, పార్టీ కార్యకర్తలు దళితబంధు ఇప్పిస్తామని డబ్బులు అడుగుతే ఇవ్వొద్దని, కార్యకర్తలు కూడా డబ్బులు అడగొద్దని సూచించారు. దళితబంధు పథకానికి అర్హులైన దళితులను గ్రామాల వారీగా ఎంపిక చేసి దరఖాస్తులు అందజేయాలన్నారారు. కోరుట్ల నియోజకవర్గంలో సొంత స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.3లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి మూడు లక్షల ఇళ్లు మంజూరు అయ్యాయని, మండలానికి 400 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. మెట్‌పల్లి ఆర్టీసీ డిపో కోరుట్లకు తరలిపోతుందని కొందరు పుకార్లు పుట్టిస్తున్నారని, ఆర్టీసీ డిపో మెట్‌పల్లిలోనే ఉంటుందని హామీ ఇచ్చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపీవో కృపాకర్, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, ఆర్‌డబ్ల్యూఎస్‌డీఈ ఆనంద్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చైతన్యశ్రీ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'మీరు నేను'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ప్రతిష్ఠాత్మకంగా 'మీరు నేను' కార్యక్రమం చేపట్టానని, దీని ద్వారా గ్రామానికి వచ్చి నేరుగా సమస్యలను తెలుసుకుంటున్నానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి మండలంలోని ఇటిక్యాల గ్రామంలో మీరు నేను కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ సామల్ల లావణ్య, నాయకులు స్వామిరెడ్డి చంద్రశేఖర్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, రుక్కు, నీరటి శ్రీనివాస్, కుంట గంగారెడ్డి, నారాయణగౌడ్, రఘునాథ్ పాల్గొన్నారు.

రాష్ట్రం ఏర్పాటయ్యాకే జగిత్యాల అభివృద్ధి

జగిత్యాల: రాష్ట్రం ఏర్పాటయ్యాకే జగిత్యాల అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని తీన్‌ఖని నుంచి జామామసీదు వరకు రూ.77 లక్షలతో ఏర్పాటు చేస్తున్న బీటీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ బోనగిరి నరేశ్, కౌన్సిలర్లు రాంకుమార్, పద్మావతి, దుర్గయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి..

జిల్లా కేంద్రంలోని లింగంపేటకు చెందిన రైతులు లింగంపేటలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. అలాగే ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ వారికి బస్‌డిపో వద్ద షెడ్డు నిర్మాణం కోసం రూ.5 లక్షల ప్రొసీడింగ్ కాపీ అందజేశారు. అలాగే సెర్ప్ ఉద్యోగులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ మెంబర్ సుధాకర్‌రావు, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, జెడ్పీటీసీ మహేశ్, నక్కల రవీందర్, సంధ్యారాణి, అశ్వినిజాదవ్ పాల్గొన్నారు.

గౌడ సంఘానికి నిధులు మంజూరు చేయాలి

రాయికల్: మండలంలోని తాట్లవాయి గౌడ సంఘానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను గౌడ సంఘం నాయకులు కోరారు. ఎమ్మెల్యే స్పందించి రూ.2.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, సురేందర్‌నాయక్, సర్పంచ్ రాగి సాగరిక, శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఆకుల మల్లేశం, నాయకులు గడ్డం రవిగౌడ్, గడ్డం సత్తయ్య, జగన్, గంగారాం, బుర్ర లక్ష్మణ్, రమేశ్‌గౌడ్, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో యువత పాత్ర కీలకం

జగిత్యాలరూరల్: సామాజిక సేవలో యువత పాత్ర కీలకమని, ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం జగిత్యాల అర్బన్ మండలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ ములాసపు లక్ష్మి, సర్పంచ్ రౌతు జయ, హెచ్‌సీపీ జిల్లా మెంబర్ దావ సురేశ్, మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ తిరుపతి పాల్గొన్నారు.

అర్హులనే పథకాలకు ఎంపిక చేయండి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మల్లాపూర్: ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు, డబుల్‌బెడ్రూం పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజాప్రతినిధులు డబ్బులు అడగొద్దని, అర్హులనే ఎంపిక చేయాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కాటిపెల్లి సరోజన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. నియోజకవర్గానికి 3వేల దళితబంధు, 1100 డబుల్‌బెడ్రూం ఇళ్లు మంజూరయ్యాయని, మల్లాపూర్ మండలానికి 500పైగా దళితబంధు, 200 డబుల్‌బెడ్రూం ఇళ్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. గ్రామాల్లో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అభివృద్ధి పనుల్లో అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఉపాధిహామీ ఏపీవో సతీశ్ పనితీరు బాలేదని డీఆర్డీవో లక్ష్మీనారాయణ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లి బదిలీ చేయాలని సూచించారు. సభ్యులు లేవనెత్తిన మిషన్ భగీరథ, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, తహసీల్దార్ రవీందర్, ఇన్‌చార్జి ఎంపీడీవో జగదీష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎం.ఎ.సత్తార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలుశాఖల డిప్యూటీ ఈఈలు, ఏఈలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ యంత్ర పరికరాల అద్దె కేంద్రం ప్రారంభం..

మండల కేంద్రంలోని శ్రీకనక సోమేశ్వర మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్ర పరికరాలు అద్దె కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాటిపెల్లి సరోజన, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో జగదీష్, ఐకేపీ(సెర్ప్) డీపీఎం వెంకటేశ్, ఏపీఎం రాజేశ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు ప్రమీల, సీసీలు లక్ష్మీరాజం, రమేష్, రాజు, స్రవంతి, వీవోఏలు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అంజయ్య

కోరుట్లరూరల్: మండలంలోని కల్లూరు గ్రామ శివారులో గల కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రభుత్వ యునాని వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవినాయక్ ఆయుష్ వైద్య విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ వి.అంజయ్య, ప్రిన్సిపాల్ సుమలత, డాక్టర్ అఫీజ్ ఉన్నిస్, మెడికల్ ఆఫీసర్ ఎండీ సబీర్, శేఖర్ పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం



టోర్నీని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కథలాపూర్: మండలంలోని ఊటపల్లి గ్రామంలో రాచర్ల చిన్న అంజయ్య స్మారక వాలీబాల్ టోర్నీని శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల నుంచి ఇన్విటేషన్ టీమ్‌లతో టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బైర దేవ్‌యాదవ్, సర్పంచ్ గజ్జెల స్వామి, ఎంపీటీసీ బాదినేని రమేశ్, ఉపసర్పంచ్ ఏజీబీ గణేశ్, ఏజీబీ మహేందర్, పాల నవీన్, ముదాం ప్రవీణ్ పాల్గొన్నారు.

జీతాల్లేక సిబ్బంది పని చేస్తలేరు



అధికారులను ప్రశ్నిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కథలాపూర్: గ్రామపంచాయతీల్లో పనిచేసే సిబ్బందికి నెలనెల జీతాలు రాకపోవడంతో పనిచేస్తలేరని, ఇక పాఠశాలల్లో పారిశుధ్యం పనులు ఎలా చేయించాలని పలువురు సర్పంచులు మండల సభలో వాపోయారు. కాగా శనివారం కథలాపూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ జవ్వాజి రేవతి అధ్యక్షతన జరిగింది. ఇటీవల గ్రామాల్లో కురిసిన వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని వైస్ ఎంపీపీ కిరణ్‌రావు కోరగా.. పంట నష్టపోయిన రైతుల నివేదిక తయారు చేస్తున్నట్లు ఏవో యోగితా సమాధానమిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేయించేందుకు ఎప్పటిలాగే స్కావెంజర్లను నియమించాలని ఇందుకు మండల సభలో తీర్మానించాలని తాండ్రియాల సర్పంచ్ గడీల గంగప్రసాద్ కోరారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం నీళ్లు సరిగా రావడంలేదని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందన కరువైందని సర్పంచులు గోపు శ్రీనివాస్, సరోజ సభలో ప్రస్తావించారు. సంబంధిత ఏఈలు సమాధానం చెప్పిన తీరుపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడున్నరేళ్లుగా మిషన్ భగీరథ నీళ్ల సమస్య ఎందుకు పరిష్కరించడంలేదని ఎంపీపీ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు గ్రామాల్లో తిరిగి సమస్యలు తెలుసుకోవాలని జెడ్పీటీసీ నాగం భూమయ్య సూచించారు. గ్రామాల్లో ప్రజల అవసరాలకు ఉపయోగించే బోరుబావులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని అంబారిపేట సర్పంచ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. అనంతరం మండలస్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా అన్ని గ్రామాల సర్పంచులను, ఎంపీటీసీలను, కార్యదర్శులను సన్మానించి ప్రశంసాపత్రం అందించారు. సమావేశంలో ఎంపీడీవో జనార్ధన్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత



డిపాజిట్ బాండ్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

సారంగాపూర్: మండలంలోని రేచపల్లికి చెందిన జుట్టు మల్లేశ్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికి మల్లేశ్ మిత్రులు, పూర్వ విద్యార్థుల మిత్ర బృందం రూ.50వేలు అందజేశారు. మల్లేశ్ మండలంలోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–01లో పదో తరగతి చదివాడు. ఇటీవల మల్లేశం క్యాన్సర్ వ్యాధితో మృతిచెందాడు. అతడితో చదివిన పూర్వవిద్యార్థులు రూ.50వేలు మృతుడి కుమారుడు మోక్షిత్ పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ కార్డును మృతుడి భార్య సంగీతకు అందజేశారు. సర్పంచ్ ఎడమల జయ, మిత్ర బృందం సభ్యులు బండారి వెంకటేశ్, మైదం ప్రభాకర్, గుండేటి రాజు, బొడ్డుపల్లి శేఖర్, రాజశేఖర్, నరెడ్ల సురేశ్, నంద సంతోష్, దీటి జనార్ధన్, జంగలి జగన్, దీటి శ్రీను, నారెల్ల జగన్, దుబ్బ అంజి పాల్గొన్నారు.

గీత కార్మికుడికి సాయం..

మండలంలో రేచపల్లికి చెందిన గీత కార్మికుడు రంగు శంకరయ్య ఇటీవల తాటిచెట్టు ఎక్కే క్రమంలో కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం సంఘం అధ్యక్షుడు జోగినపల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మోత్కూరి సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, మిత్రులు కలిసి రూ.11,106 అందజేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం



పరామర్శిస్తున్న సంజయ్‌కుమార్

మల్లాపూర్: బీఆర్ఎస్ కుటుంబ సభ్యులైన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని గొర్రెపల్లి, వాల్గొండ, కొత్త దాంరాజుపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఎంపీపీ కాటిపెల్లి సరోజన, వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి, సర్పంచ్‌లు మైదాసు శ్రీనివాస్, బద్దం సరిత, దండిక గంగు, ధరంసోత్ కళావతి, ఎంపీటీసీలు క్యాతం సుజాత పాల్గొన్నారు.

పీఎం దిష్టిబొమ్మ దహనం

పెగడపల్లి: ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు శనివారం మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ కార్యాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రాములుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

వీవీరావుపేటలో..

మల్లాపూర్: మండలంలోని వీవీరావుపేటలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతు శేఖర్, గ్రామాధ్యక్షుడు నానం రాకేశ్, నాయకులు అచ్చ సాగర్, తీట్ల పున్నం, బాజోజి సత్యనారాయణ, బెజ్జారపు శ్రీనివాస్, గుగ్లావత్ అజయ్, అచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సైకిళ్లు అందజేత



సైకిళ్లు అందజేస్తున్న అభిమానులు

వెల్గటూర్: సినీనటుడు రాంచరణ్ జన్మదినం పురస్కరించుకొని మెగాస్టార్ చిరంజీవి అభిమాని జీవీ దుర్గారావు సహకారంతో ఆరుగురు పేద విద్యార్థులకు సైకిళ్లు, 65 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేశ్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి విద్యార్థుల వివరాలు సేకరించారు. ఎండపల్లి మండలం కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ కొమ్ము రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ కవిత, చిరంజీవి అభిమానులు రమేశ్, దుర్గాప్రసాద్, సత్తిబాబు పాల్గొన్నారు.

మహిళా సంఘాల స్వచ్ఛతా ప్రతిజ్ఞ

కోరుట్ల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛోత్సవ్ 2023 కార్యక్రమంలో భాగంగా శనివారం మహిళా సంఘాలతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



విద్యార్థులతో వైద్యురాలు, అంగన్‌వాడీ టీచర్లు

జగిత్యాలరూరల్: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జానకి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని లక్ష్మీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ నిర్వహించారు.

కోరుట్లరూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ ఉన్నత పాఠశాలలో శనివారం పోషణ్ పక్వాడపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

రాయికల్: మండలంలోని ఇటిక్యాలలోని మోడల్ స్కూల్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.

కథలాపూర్: మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా బాలికలకు హెచ్‌బీ పరీక్షలు చేశారు.

మల్యాల: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు రక్తపరీక్ష చేసి, ఆయుష్ కిట్ అందజేశారు.

మల్లాపూర్: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్, కేజీబీవీ విద్యాలయంలో పోషణ పక్వాడ నిర్వహించారు. అనంతరం జెడ్పీ హైస్కూల్, కేజీబీవీల్లో బాలికలకు హెచ్‌బీ రక్తపరీక్షలు నిర్వహించారు.

పెగడపల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో స్థానిక అంగన్‌వాడీల ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు.

విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్లు

ధర్మపురి: ధర్మపురిలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ప్రభుత్వ యునానీ వైద్యాధికారి అతర్ ఫాతిమా, ప్రిన్సిపాల్ శ్రీలత పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ విద్యార్థులకు వైద్య పరీక్షలు

కొడిమ్యాల: మండలంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు శనివారం హెచ్‌బీ పరీక్షలు నిర్వహించారు. జెడ్పీటీసీ ప్రశాంతి, ఐసీడీఎస్ మల్యాల ప్రాజెక్టు సీడీపీవో నర్సింగారాణి, కొడిమ్యాల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్స్ నరేశ్, సంద్రాలపల్లి హెచ్‌ఎం ఆదిరెడ్డి, కేజీబీవీ ఎస్‌వో పద్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ సుధారాణి, ఉమ పాల్గొన్నారు.

✦ పశువులకు రేబిస్ వ్యాక్సిన్

జగిత్యాలరూరల్: మండలంలోని హన్మాజీపేటలో 240 పశువులకు యాంటీ రేబీస్ వ్యాక్సిన్ టీకా వేశారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ హిమజ. పశువైద్యాధికారులు దైవవీణ, రాజేశ్‌నాయక్, సర్పంచ్ బొడ్డు దామోదర్, ఉపసర్పంచ్ రాజనర్సయ్య, కార్యదర్శి శ్వేత, రైతులు పాల్గొన్నారు.

✦ సంఘం అభివృద్ధిలో రైతులే కీలకపాత్ర

సారంగాపూర్: సహకార సంఘం అభివృద్ధిలో రైతులదే కీలకపాత్ర అని సంఘ చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, సీఈవో ఎండీ.ఇస్మాయిల్ అన్నారు. ఈ మేరకు శనివారం సారంగాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. వైస్‌చైర్మన్ పల్లపు బాపిరాజు, సంఘం డైరెక్టర్లు ఇబ్రహీం, రాంచంద్రారెడ్డి, శేఖర్‌రెడ్డి, గంగారాం, రాజయ్య, ఆనందరెడ్డి, శాంతమ్మ, లక్ష్మి, మోహన్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

✦ సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్ గ్రామంలో శనివారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణానికి సర్పంచ్ సోమ ప్రభాకర్ భూమిపూజ చేశారు. ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, కార్యదర్శి రాజన్న పాల్గొన్నారు.

✦ ప్రభుత్వ పాఠశాల పర్యవేక్షణ

మల్లాపూర్: మండలంలోని సాతారం ప్రాథమిక పాఠశాలను నోడల్ అధికారి రమేశ్‌తో కలిసి ఎంఈవో భీమయ్య శనివారం పర్యవేక్షించారు.

✦ సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

సారంగాపూర్: మండలంలోని కోనాపూర్‌లో రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలోని కంకాలమ్మ ఆలయంలో జరుగుతున్న వార్షిక వేడుకల్లో పాల్గొన్నారు.

✦ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

వెల్గటూర్: మండలంలోని వెంకటాపూర్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం శనివారం పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచంద్రం, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, గ్రామ అధ్యక్షుడు అల్లం శంకరయ్య, ప్రధాన కార్యదర్శి కంది తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పొడేటి రవి పాల్గొన్నారు.

✦ లింగాపూర్‌లో బీఆర్ఎస్ సమావేశం

పెగడపల్లి: మండలంలోని లింగాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామశాఖ సమావేశం శనివారం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, వెంకన్న కోరారు. నాయకులు రామచంద్రం, సత్తయ్య, వీరేశం, నరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వేణుగోపాల్, రాజేశ్వర్‌రావు, ఆంజనేయులు, తిరుపతి, రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

వాల్మీకి వాసానికి రూ.లక్ష వితరణ



చెక్కు అందిస్తున్న చైర్మన్ హన్మండ్లు, డాక్టర్లు సుమన్, సుజిత్

రాయికల్: పట్టణంలోని వాల్మీకి ఆవాసం నూతన భవన నిర్మాణానికి రాయికల్ మోర కళావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రూ.లక్ష చెక్కును శనివారం ట్రస్ట్ వ్యవస్థాపకులు, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అందజేశారు. డాక్టర్ మోర సుమన్, డాక్టర్ మోర రోజా, డాక్టర్ సుజీత్, డాక్టర్ శ్రీలత పాల్గొన్నారు. వీరిని ఆవాసం కమిటీ కార్యదర్శి నందెల్లి మదన్‌మోహన్‌రావు, సభ్యులు కన్నవేని మల్లారెడ్డి, అశోక్, మహిపాల్‌రెడ్డి అభినందించారు.